# 5వ బెటాలియన్ లో డిఐజి తనిఖీలు



2 లో

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 27 | మార్చి | 2025 | పేజీలు : 20







# డెడ్ లైన్ మార్చి 31

**మిగిలింది 4 రోజులే...**

**సాగుతున్న... ఎల్ ఆర్ఎస్**

**ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు అంతంతే**

**31వ తేదీతో ముగియనున్న ఫీజు గడువు**

సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, మార్చి 26, మేజర్ న్యూస్: ఎల్ఆర్ఎస్ ఫీజుకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన రాయితీ గడువు ముంచు కొస్తుంది. గడువు లోగా పూర్తి కావడం కష్టమనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతు న్నాయి. మార్చి 31కి కేవలం నాలుగు రోజులే ఉండడం అందులో సెలవులు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో లే అవుట్ రెగ్యుల రైజేషన్ స్కీం కు దరఖాస్తులు వచ్చాయి. అయిదారు నెలలుగా ఎల్ఆర్ఎస్ ప్రాసెసింగ్ కొనసాగుతన్నప్పటికి అనుకున్నంత స్పందన కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఫీజులో 25 శాతం తగ్గిస్తామనడంతో

## పార్లమెంట్ లో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లుపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





5 లో



5 లో

కల్తీ విత్తనాలతో పంట నష్టం

## ఆందోళనలో రైతులు

తాడిచెర్ల లో శ్రీసాయిరాం పెస్టిసైడ్స్ నిర్వాహకం

## ఇసుకా సురుల ఇష్టారాజ్యం

పట్టపగలే పట్టణ కేంద్రానికి, అక్రమ ఇసుక రవాణా

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు బేఖాతర్



2 లో



## కోటగుళ్లలో బిజెపి నేతల పూజలు

### గోశాలకు దానా బస్తాల వితరణ



గణపురం రూరల్, మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య : కతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధ వారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని శాలు వాలు పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో, గణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలి, బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ మండల నాయకులు బుక్యా హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకా సురుల ఇష్టారాజ్యం

తొర్రూర్ మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రానికి పట్టబగలే అక్రమ ఇసుక రవాణా, చేస్తున్న, మండల రెవెన్యూ అధికారులు మాత్రం చోద్యం చూడడంతో చర్చనీ అంశంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఇసుకకు ఎలాంటి అనుమతులు లేవని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ, ఇసుకసురులకు మండల అధికార యంత్రాంగం, కొమ్ము కాయడంతో, యదేచ్చగా, అక్రమంగా ఇసుక రవాణా, అక్రమార్కులు, చేయడం ఆనవాయితీగా మారిందని స్థానికులు చెప్పుకొస్తున్నారు. ఇసుక రవాణా చేసే వ్యవసాయ ట్రాక్టర్లు, నెంబర్ ప్లేట్లు లేకుండా, ఇసుకను తొర్రూర్ పట్టణ కేంద్రానికి రవాణా చేయడం విశేషం. 'ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపుతానన్నా, అధికారుల మాటలు, నీళ్ల మూటలేనా' అని స్థానికులు ముచ్చటిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులకు, అడ్డుకట్ట పడేది ఎన్నడంటూ, స్థానికులు నివ్వరపోతున్నారు. ఈ దందా ఈ విధంగానే కొనసాగితే, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయితే, 'ఎంకి పెండ్లి సుబ్బి చావుకు వచ్చిన చందంగా' మారనున్నదని స్థానికులు భావిస్తున్నారు. కావున జిల్లా ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించి, అక్రమ ఇసుక రవాణాను నిలువరించాలని కోరుతున్నారు.

# డెడ్ లైన్ మార్చి 31

మొదటి పేజీ తరువాయి..

కదలిక వచ్చింది. చాలా మంది అక్రమ లేఅవుట్ స్థలాన్ని క్రమబద్ధీకరించేందుకు ముందుకు వస్తున్నారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సందేహాల నివృత్తి, సాంకేతిక సమస్యలు వెంటాడుతున్నాయి. ఈనెల 31 వ తేది లోపు అర్జీదారులతో డబ్బులు కట్టించండి తరువాత సమస్యల సంగతి చూద్దామ ని అధికారులు పేర్కొంటున్నారు. రుసుంలు కడతాం, స్థల క్రమబద్ధీకరణ పై స్పష్టత ఇవ్వాలని అర్జీ దారులు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ నగర పరిధిలో 1.10 లక్షల దరఖాస్తులు వచ్చాయి. సుమారు 50 వేలకు పైగా అర్జీదారుల స్థలాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అందులో 25వేల కు పైగా రుసుం చెల్లించాలని చరవాణులకు సమాచారం పంపించారు. 8 వేలకు పై గా మంది రుసుం చెల్లిం చారు. 15 వేల పై చిలుకు దరఖాస్తులు నిషేదిత , చెరువు కుంట, బఫర్ జోన్ తదితర సమస్యలతో పక్కన ఉంచారు. ఇంకా 60 వేల దరఖాస్తుల స్థలాల పరిశీలన చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో కూడా ఎల్ఆర్ఎస్ ఫీజుల చెల్లింపు అంతంతే మాత్రంగా ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా అక్రమ లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధికరణ కు అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. యాప్ లో సాంకేతిక సమస్యలు, సందేహాలు తీర్చే వారు కరవయ్యారని ఎక్కడికి వెళ్లి తే సరైన సమాదానం దొరుకుతుందో తెలియక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నట్లు అర్జీదారులు పేర్కొంటున్నారు. 2020 ఆగస్టు లో రూ. 1000 చెల్లించ న దరఖాస్తు దారులకు ఫోన్ చేయడం మళ్లీ ఫాలో చేయకపోవడంతో ఆర్టి దారులు పట్టించుకోవడం లేదు. ఎల్ఆర్ఎస్ యాప్ లో ఒక రకంగా , క్షేత్ర స్థాయి ఉద్యోగులు మరో రకంగా చెబుతున్నారు. దీంతో రుసంల ఖరారులో తప్పదాలు బయట పడుతున్నాయి. స్థలాలు, క్రమబద్ధీకరించుకోవాలని జిల్లా కలెక్టర్లు, కమిషనర్ లు చెబుతున్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో అనధికార లే అవుట్లు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2020 లో ఎల్ఆర్ఎస్ తీసుకు వచ్చింది. అందులో భాగంగా అర్హులు చెల్లించే ఫీజు లో ప్రభుత్వం 25 శాతం రాయితీ ఇచ్చింది. 2020 ఆగస్టు 26కు ముందుఅనధికార భూములు ఉన్న వారు ఎల్ఆర్ఎస్ కోసం రూ. 1000 చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. కొన్నికారణాలతో వాటిని క్రమబద్ధీకరించలేదు. గతేడాది నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తున్నా , ప్రజల నుంచి అంతగా స్పందన రాలేదు. దీంతో గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చే యని వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీ తో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించి ఈ నెల 31వ తేది వరకు గడువు విధించింది. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 1000 చెల్లించకుండా , దరఖాస్తు కూడా చేసుకొని వారికి మాత్రం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి అక్కడే ఎల్ఆర్ఎస్ ఫీ జు చెల్లించుకునేందుకు అవకాశం కల్పించింది. 25 శాతం రాయితీని కల్పించింది. ఎల్ఆర్ఎస్ రుసుంల ఖరారులో తప్పిదాలు వస్తున్నాయి. దరఖాస్తుదారుడి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆదారంగా ఫీజులు వేయాలి. కొందరు ఉద్యోగులు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ఫీజలు నిర్ధారిస్తున్నారు.ఇలా అనేక సందేహాలున్నాయి. అయితే అంతా సాఫీగా ఉన్న దరఖాస్తులకు ఫీజు చెల్లింపు ప్రక్రియ నత్తనడకన కొనసాగుతుండడం గమ నార్హం.

### శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీ ఆదాయం

## రూ.14 లక్షల 97 వేల 412 రూపాయాలు



హనుమకొండ, మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య , వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీని బుధవారం లెక్కించగా ఆదాయం 14 లక్షల 97 వేల 412 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు తెలిపారు. హుండీ ఆదాయాన్ని యూనియన్ బ్యాంక్ కెఎంసి బ్రాంచ్ లో జమ చేసినట్లు చెప్పారు. 14 యూఎస్ఏ డాలర్లు, 10 ఇంగ్లండ్ పౌండ్స్, 5 యుఏఈ దిరమ్స్, 10 యూరోలు వచ్చినట్లు పేర్కొన్నారు. హుండీలో వచ్చిన మిశ్రమ బంగారం , వెండి తిరిగి హుండీలో వేసినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ పరిశీలకులు డి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ , శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి 130 మంది సభ్యులు , దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 5వ బెటాలియన్ లో డిఐజి తనిఖీలు

గోవిందరావుపేట, మార్చి 26 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని చల్వాయి గ్రామంలోని 5వ బెటాలియన్ ను బుధవారం తెలంగాణ స్పెషల్ పోలీస్ డిజిపి సన్నీ ప్రత్యేకత తనిఖీలు నిర్వహించారు. చల్వాయి నందుగల





5వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ లో తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఐజీ సి. సన్నీ తనిఖీలు నిర్వహించగా బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రమణ్యం పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఐజి



బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి బెటాలియన్ తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




నర్సంపేట మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31 తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమబద్ధీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని, 186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టి పి ఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారంపింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల లో ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరా న్మెంట్అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ది సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించు కోవడానికి, పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలని, దాని కోసంమెటీరియల్ సైన్స్ దోహద పడుతుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచన విదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని,వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వార అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ కళాశాలను సందర్శించి కళాశాల గురించి ప్రస్తావిస్తూనాక్ ఏ ప్లస్ ప్లస్ లేదా ఎక్సలెన్స్ గ్రేడ్ రావడానికి కావలసిన అన్నిరకాల వసతుల కల్పన,ముఖ్యంగా కళాశాల అదనపు తరగతి గదులు, కళాశాలకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల ఏర్పాటు,కళాశాలలో బొటానికల్ గార్డెన్ నిర్మాణం , విద్యార్థులకు వైద్య వసతి,సోలార్ ఎనర్జీ కల్పన,మంచినీటి సౌకర్యం,ఇంకుడు గుంతల ఏర్పాటు, అడ్వాన్స్డ్ కంప్యూటర్ లాబ్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కళాశాల వసతి గృహం పై అదనపు అంతస్తు నిర్మాణం కోసం సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వంతో మాట్లాడి సహాయం చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూమెటీరియల్ సైన్స్ లో నూతన ఆవిష్కరణల ద్వార వివిధ శక్తి వనరులను, పర్యావరణమును పరి రక్షించుకోవాలని అన్నారు.వరంగల్ ఎన్ ఐ టీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి.హరినాథ్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేస్తూ మెటీరియల్ సైన్స్ ను వినియోగించుకొని వివిధ రకాల ప్రాణుల ఆకారాల మాదిరితో బుల్లెట్ ట్రెయిన్, అత్యాధునిక వాహనాలను తయారుచేయడం జరిగిందన్నారు. సదస్సు కన్వీనర్, అర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ పర్యావరణ స్పృహ సుస్తిరాభివృద్దిలో నూతన సాంకేతికతలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఉపయోగ పడుతున్నాయని



అన్నారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వరంగల్ ఎన్ వై కె డిప్యూటీ డైరెక్టర్ సి హెచ్ అన్వేష్ మాట్లాడుతూ వివిధ రకాల స్కిల్స్ పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు శాస్త్ర విజ్ఞాన రంగంలో అగ్రగామిగా నిలవాలని,ఎలాన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాల ఆలోచన ధోరణిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఫిజిక్స్ జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు.ఈ సదస్సులో 120 మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐ ఎస్ బి ఎన్ తో సావనేర్ ను కలెక్టర్ అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.తదనంతరం అతిథులను పుష్పగుచ్చం,శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సేషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ప్రత్యేకమైన ప్రదర్శనను ఏర్పాటు చేయగా ఇది అందరినీ అలరించింది. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ శ్రీమతి ఈ. కవిత,ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, అధ్యాపకులు హెప్సిబా,ప్రవీణ్ కుమార్ ,పద్మ,సుజాత, మధు, సారంగపాణి,రత్నమాల, సునీత, శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి,లక్ష్మీకాంతం, యుగంధర్,రాజు, రమేశ్ కుమార్ ,రాజిరెడ్డి,రాజేశ్వరి, మమత, బాలరాజు,లకన్ సింగ్,సుభాషిణి, సుమలత, సమత, సురేష్, రాజ్ కుమార్, భారతి,కృష్ణ, మరియు బోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.






# ఉపాధి విధుల్లో పనికి తగిన లెక్క చూపాలి

## డిఆర్డిఓ మధుసూదన్ రాజు

## సోషల్ ఆడిట్ నిర్వహించిన ఎంపీడీవోబాలరాజు

నెల్లికుదురుమార్చి 25మేజర్ న్యూస్(సూర్య) : ఉపాధి విధుల్లోమస్టర్లు, రికార్డులు తదితర విధుల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూపనికి తగ్గలెక్క చూపాలని డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజుఅన్నారు.బుధవారంమండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోఎంపీడీవోబాలరాజు అధ్యక్షతనమండలం లోని అన్ని గ్రామాలకు సంబంధించిన సోషల్ ఆడిట్ నిర్వహించారు. అనంత రంఆయనమాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం 1ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 సం.కి మండలంలోని గ్రామాలకు సంబంధించిన సోషల్ అడిట్ నిర్వహించామని, స్థానిక దీనికి డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజుహాజరై సమీక్షించారనిఅన్నారు. మండలంలో రూ.9 కోట్ల 77 లక్షల 66వేల 834 రూపాయలతో ఉపాధి పనులు చేపట్టారని,పలు గ్రామాలలో మొక్కలురక్షించడానికి ట్యాంకర్ల ద్వారా నీరు పోసినట్లు రికార్డులలో చూపినప్పటికీ ఫోటోలు చూపించకపోవడం పట్ల డి ఆర్ డి ఓ అసంతృప్తి వ్యక్తం చేశారనిఅన్నారు.మొక్కలు నాటడం వేలల్లోఅయితే బతికి ఉన్నవి కేవలం వందల్లో ఉండడమేంటని



ప్రశ్నించారు.మొక్కల రక్షణలో విఫలమవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. చేసిన పని కొంతైతే ఎక్కు వగా చూపించడం పట్ల మందలించారు. మండలం లోని ఉపాధి ఎఫ్ఏ ల నుంచి రు.1,52,910 ఫైన్ వేసి రికవరీచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్ఆర్పి కొమురయ్య డిఒవి మదన్ మోహన్ రెడ్డి,ఏపీసి జగన్మోహన్ రెడ్డి,ఎస్ క్యూ సి ఓ పుష్పలత,ఏపీవో మాధవి పంచాయితీ కార్యదర్శులు ఈసీలు,టిఎలు, ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కలియుగ కర్ణుడు
# అల్లం బాల కిషోర్ రెడ్డి

గీసుగొండ మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య) ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నది అక్షరాల నిజం చేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొంది,ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సహాయాలు చేస్తూ అండగా ఉంటూ.. అందరి అభిమాన నాయకుడుగా,అన్నగా అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రజల్లో గుర్తింపు పొందారు.సహాయం చిన్నపదమే అయిన దానికి పెద్ద మనసు కావాలి నూటికో కోటికో ఒక్కరు ఉంటారు.అలాటి వారిలో అల్లం బాల కిషోర్ రెడ్డి ఒకరు.బాలకిషోర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.వివరాల్లోకి వెళితే గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన అల్లం జోజీ రెడ్డి-రాణి దంపతుల చిన్న కుమారుడు అల్లం బాలకిషోర్ రెడ్డి తన తల్లి దండ్రులు చూపిన సేవా మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాల్లో దుసుకుపోతున్నాడు.బాల కిషోర్ సతీమణి అల్లం స్వప్నా దేవి సైతం నిరుపేదలకు ఆర్థిక సహాయాలు చేస్తున్నారు.





## విరాళాలు.... ఆర్థిక సహయాలు.. ప్రోత్సాహకాలు..

నియోజకవర్గస్థాయిలో యువతకు, క్రీడాకారులకు,ఎలాంటి టోర్నమెంటు ఏర్పాటు చేసిన తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ వారిని ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నారు.యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో వారికి క్రీడా సామగ్రి,టీషర్ట్స్,షూస్ అందించి క్రీడాకారుల్లో,యువతలో చెరగని ముద్ర వేసుకున్నారు.మండలంలో ఇటీవల రాష్ట్రస్థాయి ఖో ఖో టోర్నమెంటు నిర్వహణకు రూ.5 లక్షల భారీ విరాళం అందివ్వడంతో పాటు క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేసి గొప్ప మనసు చాటుకున్నారు.నిరుపేద కుటుంబంలో ఎవరు మరణించిన వారి కుటుంబానికి తన టీం ద్వారా వెంటనే ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తున్నారు.శుభకార్యంలోనూ కానుకలను అందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.పలు గ్రామాల్లోనూ ఆలయాలకు భారీ విరాళాలు అందచేసి భక్తి భావాన్ని చాటుకున్నారు.











## త్వరలో ట్రస్టు ఏర్పాటు

నియోజకవర్గ స్థాయిలో మరిన్ని సేవలు అందించడానికి ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలు విస్తృత పరుస్తానని కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి తెలిపారు.ప్రజలకు, నిరుపేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని,వారికోసం ఎందాకైన వెళ్తానని ఆయన స్పష్టం చేశారు.





## మండల రాజకీయాల్లో బాల'కీ'షోర్ ..

మండలంలోని రాజకీయాల్లో తన మార్క్ చూపిస్తూ కొండంత అండతో కాంగ్రెస్ పార్టీలో దూసుకు పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్దే లక్ష్యంగా తమ అనుచరులు,కాంగ్రెస్ నాయకుల సహకారంతో పనిచేసి సేవలు కొనసాగిస్తానని ఆయన అన్నారు.తనని నమ్ముకున్నవారికి అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

- హెల్పింగ్ నేచర్ కు బ్రాండ్ అంబాసిడర్
- మాటలు మౌనం...సేవలు ఘనం
- నిరుపేదలకు అండ..ప్రజా సేవే అతని అజెండా
- ఆలయాలకు విరాళాలు
- క్రీడాకారులకు ప్రోత్సాహకాలు
- నిరుపేదలకు ఆర్థిక సహాయాలు
- యువ కిషోరంకు ప్రశంసల జల్లు
- నియోజకవర్గ స్థాయిలో బాలకిషోర్ రెడ్డి సేవలు
- రాజ'కీ'యాల్లో ఏబిఆర్ మార్క్



## మచ్చుకు కొన్ని సేవా కార్యక్రమాలు

- గీసుగొండలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నమెంట్ కు రూ.5లక్షల విరాళం
- మనుగొండ గ్రామంలో ఆర్చ్ నిర్మాణం, అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహాల ఏర్పాటు.
- ఎలుకుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు,అదే గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోని విగ్రహానికి వెండి శఠగోపం బహుకరణ.
- ఊకల్ గ్రామంలో పెద్దమ్మ గుడి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు.
- మనుగొండ,మరియాపురం గ్రామంలోని చర్చిల ముందు సిసి రోడ్ల నిర్మాణం.
- గీసుకొండ మండలం గంగదేవిపల్లి,దుగ్గొండి మండలం బందంపల్లి,గ్రామాల ముఖద్వారాల నిర్మాణాల ఏర్పాటుకు సహాయం.
- విద్యార్థులకు దుప్పట్లు,బుక్స్,షూస్ పంపిణీ.
- అక్కంపేట గ్రామంలోని సమ్మక్క సార్లమ్మ గద్దేవద్ద భారీ స్టీల్ కెడ్ల ఏర్పాటు.
- నేతాజీ సర్వీస్ టీం కు సహాయం.
- శుభాఅశుభా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాలు,కానుకలు అందజేత.
- కొమ్మాల జాతరలో సొంతంగా ప్రభ బండి ఏర్పాటు.








## ప్రజా సమస్యల పరిష్కారం పై

# అధికారులు దృష్టి సారించాలి



### కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం రూరల్ మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమర్థంగా, సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులు విచారణ, త్రాగు, సాగు నీరు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనుల పురోగతి, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతంపై అధికారులు దృష్టి సారించాని తెలిపారు. పంట పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి వారం సాగు నీటిపై మండల స్థాయిలో యాసంగి పంటకు నీటి నిర్వహణపై సమీక్ష నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటకు నీటినిర్వహణపై ప్రతి మండలంలో రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సాగునీటి పంటకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు సమస్య ఎక్కడ వచ్చే అవకాశం ఉంటుందో నీటి పరిష్కారానికి రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అన్నారు. రైతులకు నీటి షెడ్యూల్ పై సమాచారం అందించాలని అన్నారు. పంటల సంరక్షణ కు అధికారులు కృషి



చేయాలని అన్నారు. సాగునీరు విషయమై వచ్చే అంశాలపై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నీరు అందేలా చూడాలని అన్నారు. నీటి కాల్వల వద్ద నీటిని బ్లాక్ చేయకుండా చూడాలని, ఎక్కడైనా గేట్ బ్లాక్ చేస్తే వెంటనే అధికారులను సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన రేషన్ కార్డులు ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను గుర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, పంచాయతి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లుపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఇందులో నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు పై బుధవారం ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశ వ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ సూచించారు. లోక్సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశాకిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందని, వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు. గుజరాత్లోని ఆనంద్లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ, పరిశోధనకు ఊతమిస్తుందని, అయితే వరంగల్ రైతులకు ఇది అందుబాటులో ఉంటుందా అని ఎంపీ ప్రశ్నించారు. ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ, గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం అన్నారు. తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక, 50 శాతం గ్రామీణ కార్మికులకు శిక్షణ, 10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని డా. కావ్య కోరారు. వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది. ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమానత్వ దీపస్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలని పేర్కొన్నారు. సహకార లభ్యత, సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతంగా రూపొందించాలని సభను కోరారు. గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోంది, తెలంగాణ ఎదురుచూస్తోంది అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

# కల్తీ విత్తనాలతో పంట నష్టం... ఆందోళనలో రైతులు

### తాడిచెర్ల లో శ్రీసాయిరాం పెస్టిసైడ్స్ నిర్వాహకం

మల్హార్, మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య : కొందరు నకిలీ విత్తన కేటుగాళ్లు గ్రామాల్లో తిష్ట వేస్తూ రైతులకు లేని పోని మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నామని అధికారులు చెబుతున్నా విత్తనాలు లభించక రైతులు నకిలీ విత్తన మాయగాళ్ల ఉచ్చులో పడుతున్నారు. ఇందుకు సాక్షాత్తు నిదర్శనమే






మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన రామిడి రాజయ్య అనే కౌలు రైతు ఇదే గ్రామంలో శ్రీసాయిరాం ట్రేడర్స్, పెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం వద్ద 27..11..2024న 1010 రకానికి చెందిన వరి విత్తనాలు పది కిలోల మొత్తం 4 బస్తాలు రూ.3వేలకు విక్రయించాడు.రెండున్నర ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని విత్తనాలను నారుపోసి నాటువేశాడు.పొలం అంత పొట్టదశ నుంచి ఇనే దశకు చేరుకుంది.పొలం అంత ఈనకుండా సగం ఈని వడ్ల గింజలై కోతకు చేరుకుంది.సంగం పొలం మాత్రం తాలు దశలోనే ఉండడంతో తనపొలం కల్తీ విత్తనాలను గురైయిందని బాధిత రైతు ఒక్కసారి ఆందోళనకు గురయ్యాడు. వెంటనే పెస్టిసైడ్ వ్యాపారికి సమాచారం ఇచ్చాడు. వ్యాపారి పెడచెవిన పెట్టడంతో గ్రామస్తులకు,వ్యవసాయ శాఖ అధికారులకు



సమాచారం ఇవ్వడంతో బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీజ,ఏఈఓలు పంటను పరిశీలించారు. రైతుకు విత్తనాలు విక్రయించిన డీలర్,విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీ అధికారులను పిలిపించి తమకు న్యాయం జరిగేలా చూస్తామని వ్యవసాయ అధికారులు చెప్పినట్లుగా బాధిత రైతు తెలిపారు. పంట ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎకరాకు రూ.40 వేల ఖర్చులు అయ్యాయని,నకిలీ విత్తనాలు అంటగట్టిన వ్యాపారిపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని,లేదంటే ఆత్మహత్య చరణ్యమని బాధిత రైతు వాపోయాడు.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం

**గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం**

**ఇందులో భాగంగానే 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం**

**రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి**

**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించాము**

**భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు**

**సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 26 (మేజర్ న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని





సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలోసొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

### తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు...

33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు.



అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడంతెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్ అండ్ టెక్నికల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం,జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్,రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలి

## టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి

రాయపర్తి మార్చి 26 (మేజర్ న్యూస్ సూర్య) : ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన రంజాన్ వేడుకలను సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి కోరారు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కొండూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పూస సతీష్ ఆధ్వర్యంలో మసీదులో బుధవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి లతో కలిసి హాజరై ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు పళ్ళు ఫలహారాలను అందజేశారు ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన



రంజాన్ పండుగలో ఉపవాస దీక్షలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు రంజాన్ పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగలో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకోవాలని వారందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు వారి వెంట పాలకుర్తి ఆలయ కమిటీ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మహేందర్ మందాటి సుదర్శన్ రెడ్డి చిర్ర ఎల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సప్తమ బ్రహ్మోత్సవాలు

## చక్రస్నానం పూర్ణాహుతి గరుడ వాహన సేవ ధ్వజారోహణ పవళింపు సేవ



మహబూబాబాద్ టౌన్, మార్చి 26, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీరామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్త బ్రహ్మ ఉత్సవాల సందర్భంగా నిన్న అలివేలుమంగా పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషములకు శుభ ముహూర్తాన శ్రీ అలివేలుమంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవం అంగరంగ వైభవంగా పురోహితుల మంత్రోచ్చారణలతో మొదలై సన్నాయి వాయిద్యాల ,అశేష భక్తుల మధ్య కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవంలో నగర ప్రముఖులు దంపతులు కళ్యాణంలో కూర్చొని స్వామివారి కృపాకటాక్షాలు పొందినారు.ఈ కళ్యాణాన్ని బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ కృష్ణ ప్రసాద్ హెచ్ శ్రీ వాచవ్ అగ్నిహోత్రం మిథున్ బాబు నిర్వహించినారు. ఈ కళ్యాణంలో మహిళలు అత్యధికంగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించినారు.



బుధవారం ఉదయం విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం నిత్య హోమం బలిహరణ అవబ్రదోత్సవం చక్రస్నానం పూర్ణాహుతి నిర్వహించినారు ఈ కార్యక్రమంలో దంపతులు భక్తులు చక్రసస్నానంలో భాగంగా అర్చకులు భక్తులు





పాల్గొని రంగులు చల్లుకొని చక్రస్నానంలో పాల్గొన్నారు. తదనంతరం పూర్ణాహుతి నిర్వహించినారు. సాయంత్రం స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురవీధుల్లో మహిళలు కోలాటం చేస్తూ భక్తి పాటలతో నిర్వహించారు. ఈ కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



### టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి

### వరంగల్ ప్రెస్ క్లబ్ లో లాంఛనంగా ఐజేయూ సభ్యత్వం ప్రారంభం

### మండలాల వారిగా సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్

హనుమకొండ, మార్చి 26 ,మేజర్ న్యూస్, సూర్య : జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజేరాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, వరప్రసాద్, ఎంఏ. నయీం, గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, ఎం. రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి. శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి పాల్గొన్నారు.



# రూరల్ రిలేషన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి మార్చి 26 మేజర్ న్యూస్: రూరల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ బుధవారం అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ గ్రామాలతో పాటు ఎంపిక ప్రాతిపదికన 19 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో లైబ్రరీలు, స్పోరట్స్ కిట్లను, జ్ఞాన్ కి, ఫిట్ కి కార్యక్రమం ద్వారా సంస్థ వ్యవస్థాపకుడు పూణేకు చెందిన ప్రదీప్ లోకండే తన ఆర్గనైజేషన్ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. మంచి విలువలకు సంబంధించిన పుస్తకాలు, యోగా, ధ్యానం, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాసం, నీతి కథలు, వివిధ రకాల ఉపయోగకరమైన పుస్తకాలు ఉన్నాయని, పిల్లల మనోవికాసానికి, ఆరోగ్యవంత సమాజానికి, లైబ్రరీలు, స్పోరట్స్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ రిలేషన్ సంస్థ ప్రతినిధులు నితిన్ కుమార్, నంద కుమార్, సీసి ఫసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి



రాయపర్తి మార్చి 26 (మేజర్ న్యూస్ సూర్య) : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుక అని మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్ష లు చేస్తున్న ముస్లిం సోదరులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొండూరు కాట్రపల్లి గ్రామాలలోని ముస్లిం సోదరులకు దావత్ – ఇ-ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి హాజరై ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా ఎంతో కఠోరమైన ఉపవాస దీక్షలు చేసి ఆ అల్లాను వేడుకోవడం అందరితో కలిసి మెలిసి ఉండడం ఎంతో సంతోషం అన్నారు అల్లా దయవల్ల అందరూ బాగుండాలని అల్లాను కోరుకున్నట్లు ఆయన తెలిపారు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవ ఎంతో గొప్పది అన్నారు ఆయన చేస్తున్న సేవలు మరువలేనివి అన్నారు వారి వెంట ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేత ఆకుల రంగారెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి తాళ్లపల్లి సంతోష్ గౌడ్ గజవెల్లి ప్రసాద్ అశ్రఫ్ పాషా ఎల్ల స్వామి ఎండి అన్వర్ నాజర్ సైదులు యాకూబ్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### చెల్పూర్ పదవ తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ



గణపురం రూరల్ మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: పరీక్షలు ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం గణపురం మండలంలోని చెల్పూర్ జడ్పిఎస్ఎస్, అలాగే మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి రీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ అన్ని గదులను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, వైద్య తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరింటెడెంట్లకు పలు సూచనలు చేశారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలు, పరీక్షా కేంద్రాలోని ఏర్పాట్లును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపుకు సంబంధించిన వివరాలనుఅధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన 10వ తరగతి పరిక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని పరీక్షలు చాలా ప్రశాంతంగా జరిగాయని, తదుపరి జరుగనున్న పరీక్షలు కూడా ఇదే స్ఫూర్తితో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సెల్ ఫోన్స్, వాచీలు, ఎలక్ట్రానిక్. పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా తగిన పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో తరలించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, చీఫ్ సూపరింటెండెట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను

# వేగవంతం చేయండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి ,మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని



నరకపేటలోని నరక్క పేటలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సందర్శించి అక్కడున్న నీటి సమస్యలు పరిష్కరించుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహసీల్దార్ ఉప్పు కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి,మిషన్ భగీరథ ఏ. ఇ, ఏపీఓ వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





### మంత్రి చేతులమీదుగా అవార్డులు

### అందుకున్న ఆదనపు కలెక్టర్, డిఆర్డిఓ

### రుణాల రికవరి లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం

### గ్రామీణ స్థాయి లో సేర్ప్ పట్టణ,

### స్థాయిలో మెప్మాకు దక్కిన అవార్డులు



వరంగల్, మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇప్పించడం మరియు రికవరీ చేయించడంలో వరంగల్ జిల్లా గ్రామీణ స్థాయి లో సేర్ఫ్, పట్టణ స్థాయి లో మెప్మా విభాగాలు రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినందుకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలి ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా మెప్మా విభాగం నుండి ఇన్చార్జి పిడి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి అవార్డులను అందుకున్నారు. అవార్డు రావడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి సిబ్బంది వారు చేసిన కృషికి తో పాటు మంత్రి, ఎమ్మెల్యేల కృషికి వారి ప్రోత్సాహానికి గాను నేడు ఉత్తమ పురస్కారం అవార్డు దక్కడం సంతోషంగా ఉందని ఇన్చార్జి పిడి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి లు హర్షం వ్యక్తం చేశారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపితోనే సాధ్యం



## మండల అధ్యక్షులు రామకృష్ణ

శాయంపేట, మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య : ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు.బుధవారం మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ( ఒకే దేశం ఒకే ఎన్నిక ) అంశంపై వర్క్ షాప్ నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ శ్వర రాష్ట్ర సమ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక అంటే లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ,స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించుకోవడం అని తెలిపారు.దీంతో ఎన్నికల చక్రాలను సరళీకృతం చేయడం, ఖర్చులను తగ్గించడం, పరిపాలన సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యాలన్నారు. భారతీయ జనతా పార్టీ 1984 లోనే మేనిఫెస్టోలో పెట్టిందని గతంలో మెజార్టీ లేకపోవడంతో అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ముందుకు వెళ్లలేదని అన్నారు. తిరిగి బిజెపి పార్టీ 2019, 2024 మేనిఫెస్టోలో చేర్చి నిబద్ధతను చాటుకుందని, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా ఎన్నికల ఖర్చులు భారీగా తగ్గుతుందని పరిపాలనలో స్థిరత్వం ఏర్పడి ప్రభుత్వం నిర్వహించే ఎలాంటి పాలసీలకైనా అంతరాయం ఉండదని అన్నారు, సమైక్య సమన్వయం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలను మెరుగుపరుచుకుంటుందని, ఆర్థిక అభివృద్ధి చెంది స్థిరమైన పాలనకు పెట్టుబడులను ఆకర్షిస్తుందని తెలిపారు. ఒకే దేశము ఒకే ఎన్నిక మనదేశంలోనే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలలో కూడా ఈ విధమైన విధానాలను పాటిస్తూ ఎన్నికల నిర్వహించుకుంటున్నాయని ఉదాహరణకు స్వీడన్, దక్షిణాఫ్రికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించుకుంటున్నారని అన్నారు. దీనివల్ల 4.5 లక్షల కోట్ల రూపాయలు పొదుపు చేసుకోవచ్చని, దీంతో దేశ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ఖర్చులలో కూడా అవినీతి తగ్గుతుందని, ఈ ఎన్నికల అమలు చేసే విధానాన్ని మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్న హై లెవెల్ కమిటీ ఈ అంశంపై సమగ్ర అధ్యయనం చేసి మొదటి దశ లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని, తర్వాత వంద రోజులలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరుగుతాయని సూచించారన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పై ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వానికి సమైక్య నిర్మాణంపై ప్రభావం చూపి ప్రయోజనం కలుగుతుందని, వివిధ పార్టీల ప్రాధాన్యత తగ్గుతుందని అపోహతోనే ఈ విధానాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ఈ ఎన్నికల వలన రాష్ట్ర పార్టీలకు ఎలాంటి నష్టం జరగదని, స్థానిక పార్టీల ప్రాముఖ్యత కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ నెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడే శివ, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, ఉపాధ్యక్షుడు మోత్కూరి సత్యనారాయణ, నాయకులు కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, పున్నం సాంబయ్య, మునుకుంట్ల చంద్రమౌళి, వంగల భాస్కర్ రెడ్డి, మూడేళ్ల పైడి, బత్తుల రాజేష్, భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, మూడేళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారంలో ఘనంగా
## కొండా సుష్మిత పటేల్ పుట్టినరోజు వేడుకలు

గీసుగొండ మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు రాజకీయ వారసురాలు కొండా సుష్మిత పటేల్ (చిట్టక్క)జన్మదినాన్ని ధర్మారం 16వ డివిజన్ లో కొండా అభిమానులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఛౌఃజ్చుట నాయకులు,కొండా ప్రధాన అనుచరుడు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కార్పొరేటర్ కేడల పద్మ,కొమ్ముల బాబు, జనార్ధన్,కొమ్ముల కిషోర్ కుమార్,మంద బాబురావు,గోలి రవి,కొక్కొండ శ్రీకాంత్,మాడిశెట్టి రవి, కుమారస్వామి,బాలరాజు,తోటవేణు, కొమ్ముల బిక్షపతి,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భాజపా చేయూత



రేగొండ, మార్చి 26,మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని కొడవటంచ గ్రామానికి చెందిన పోగు సుమన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బుధవారం భాదిత కుటుంబాన్ని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా,మండల భాజపా నాయకులు పరామర్శించి రూ.21,016 ఆర్థిక సాయం అందజేశారు. ఈ ఆర్థిక చేయూత కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, భాజపా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పోలుసాని తిరుపతిరావు, భాజపా మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు పులుసు సతీష్, భాజపా నాయకులు సింగరి విజేందర్, కర్ణాకర్, చిరంజీవి పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని
## చాటుకున్న సీనియర్ అసిస్టెంట్



గీసుగొండ మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న యం.డి షాజహాన్ మండల కార్యాలయ అధికారులకు,సహా ఉద్యోగులకు ,పంచాయితి కార్యదర్శులకు, ఫీల్ అసిస్టెట్లు, ఈజి యస్ సిబ్బందికి రంజాన్ మాసం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విందు ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని చాటుకున్నారు. పలువురు అధికారులు ,సహా ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గీసుగొండ మసీదు లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులతో ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ వి.కృష్ణవేణి , సూపర్ డెంట్ కమలాకర్,యంపీఓ ఆడేపు ప్రభాకర్,ఏ పివో చంద్ర కాంత్, ఆర్ఐ సాంబయ్య,పంచాయితి కార్యదర్శులు,ముస్లిం పెద్దలు రహీంపాషా, శుకుర్,అలి,వలి,రఫీ తదితరులు పాల్గొన్నారు.




## నవోదయ కు
## ఇద్దరు విద్యార్థుల ఎంపిక

మల్హార్, మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రయివేటు పాఠశాల నుండి 5 వ తరగతి చదువుతున్న డి శరణ్య, జి సాయి మణి దీపిక అనే విద్యార్థులు ఇటీవల నవోదయ విద్యాలయ ప్రవేశ పరిక్ష రాశారు. ఈ సందర్భంగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో జవహర్ నవోదయ విద్యాలయంలో చదివేందుకు విశ్వదీప్తి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఎంకె సదర్శనన్ మాట్లాడుతూ పాఠశాలలో నవోదయ విద్యాలయ అర్హత కోసం ఐదేళ్ల నుంచి పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుదర్శనన్ తో పాటు తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి చిన్నారులను అభినందించారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### అంకంపల్లీ లో సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య



తాడ్వాయి మర్చి 26మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి మండలంలోని ఆంకంపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా హాజరై క్రిడలను ప్రారంభించిన యువ నాయకుడు సీతక్క తనయుడు ధనసరి సూర్య హాజరై వాలీబాల్ క్రీడల్లో గెలుపొందినవారికి మొదటి బహుమతిగా పదివేల నూట పదహారు రూపాయలు అందజేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు దక్కుతుందని , అదేవిదంగా నిత్యం క్రీడల్లో సాధన చేస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని విద్యార్థులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజు, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటెల్,బ్లాకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్,మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ,సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , పల్నాటి సత్యం,ముక్తి రామస్వామి,మాజీ ఎంపీటీసీ ఇర్సవడ్ల నారాయణ,మంకిడి సమ్మయ్య,ఇర్ప వెంకటేష్ , వంగరి సదానందం,అలెం రమేష్,మాజీ ఎంపీటీసీ మంకిడి నర్సయ్య,మంకిడి రవి,ఎంపీ నర్సయ్య, యువజన కాంగ్రెస్ మండల నాయకులు మర్రి నరేష్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ జరిపించాలి

స్టేషన్ ఘనపూర్, మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):అకాల మరణం పొందిన దైవ సేవకుడు,వక్త,మానవతా వాదీ రెవ ప్రవీణ్ పగడాల మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పాస్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని డా.బీఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతిపత్రం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ సందర్భంగా ఫెలోషిప్ అధ్యక్షుడు కె. దేవవరం,సెక్రెటరీ టి. ప్రవీణ్ కుమార్,కోశాధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశం వ్యాప్తంగా ఎన్నో సదస్సులు నిర్వహించారని పేర్కొన్నారు. రక్షణ టివి తోపాటు ప్రముఖ టివి ఛానల్లో జరిగే చర్చల్లో పాల్గొని క్రైస్తవులు పక్షాన పోరాడిన గొప్ప క్రీస్తు యోధుడని అన్నారు.పరిశుద్ధమైన బైబిల్ తోపాటు ఇతర మత గ్రంధాలపై ప్రావీణ్యం కలవాడని పేర్కొన్నారు.మనిషిని మతంతో ముడిపెట్టకుండా మనిషిని మనిషిగా ప్రేమించమని చెప్పిన గొప్ప మానవతా వాది అని అన్నారు. తాను స్వయంగా అనాథ పిల్లలను,వృద్ధులను చేరదీసి పోషిస్తున్నాడని క్రీస్తు చేసిన భోధనలకు అనుగుణంగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన మరణం మతోన్మాదుల దుశ్చర్యగా భావిస్తూ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ విషయంపై కేంద్ర, ప్రభుత్వాలు అలాగే సంబందిత పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిస్పక్షపాతంగా లోతైన విచారణ జరిపించాలని వారు కోరారు.ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎన్.టెక్నా,బి. సహోదర్,సహాయ కార్యదర్శి కె. జాన్,సహాయ కోశాధికారి కె. చార్లెస్,కార్య నిర్వహణ సభ్యులు కె. ఎస్



డానియల్,డి. ప్రభురాజ్ ,జి.సేవక్,వి.శ్రీనివాస్,కె.రవీందర్,సలహాదారులు కేసి జాన్ బన్నీ,ఆర్.నిర్మల్ జ్యోతిబాబు,ఎం.బాల స్వామి,వి. యాకోబు,సి హెహ్ తిమోతి,ఇ. కుమార్,కె. అబ్రహం బాబు,కె. థామస్,జి.లక్ష్మణ్,ఎస్.విజయ్ కుమార్,కె. ఆనందం,సింగపురం వెంకటయ్య, సింగపురం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ యంత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి గంగాజమున

శాయంపేట, మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య : వ్యవసాయ యాంత్రీకరణ పథకం( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ ) సబ్సిడీ క్రింద 12 వ్యవసాయ యంత్ర పరికరాలకై 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ,ఎస్టీ, జనరల్ మహిళా రైతుల నుండి ( 50 శాతం ) సబ్సిడీపై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని వ్యవసాయ మండలాధికారి గంగాజమున తెలిపారు. ఈ పథకం క్రింద శాయంపేట మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్ 5, తైవాన్ స్ప్రేయర్స్ 5, రోటివేటర్స్ 2, కల్టివేటర్స్ 3, ఎరువులు, విత్తనాలు వేసుకునే యంత్రం 1, పవర్ టిల్లర్ 1, పవర్ విడర్ 1, బ్రష్ కట్టర్1, బండ్ ఫార్మర్ 1, వరిగడ్డి చుట్టే యంత్రం 1, డ్రోన్ 1, మరియు ట్రాక్టర్ 1 కేటాయించడం జరిగిందన్నారు. ఇందుకుగాను సబ్సిడీపై దరఖాస్తు చేసుకునే ఆసక్తిగల ఎస్సీ, ఎస్టి మరియు జనరల్ మహిళా రైతులు మస్తు చేసుకోవాలని, దరఖాస్తు తో పాటు కొత్తగా జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకం కాపీ, ఆధార్ కార్డు కాపీ, కుల ధ్రువీకరణ పత్రం, ట్రాక్టర్ పరికరాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్స్ తో పాటు ఫోటో తీసిన దరఖాస్తు ఫారం ను టైం పేట మండల వ్యవసాయ కార్యాలయంలో ఈనెల 29వ తేదీలోగా అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంగా జమున కోరారు.




# అర్ధరాత్రి అదుపుతప్పిన ఆటో ట్రాలీ దుకాణ సముదాయాల బోర్డులు ధ్వంసం

## సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు

గణపురం మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆటో ట్రాలీ వాహనం అదుపుతప్పి దుకాణ సముదాయాల వైపు దూసుకెళ్లింది. గాంధీ నగర్ వైపు వెళ్తూ అతి వేగంగా వచ్చిన ఆటో రెండు షాపుల ముందు ఉన్న బోర్డులను ఢీకొట్టింది. దీంతో బోర్డులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.ఈ ప్రమాదానికి సంబంధించి సీసీ కెమెరాల్లో పూర్తిగా రికార్డయ్యాయి. బోర్డులను ఢీకొట్టిన అనంతరం ఆటో గాంధీ నగర్ వైపు వెళ్లిపోయింది. ఆ సమయంలో అక్కడ భారీ, ద్విచక్ర వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య



గీసుగొండ మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య) ఎన్ని హాస్పటల్స్ తిరిగినా కడుపునొప్పి తగ్గకపోవడంతో ఇంట్లో ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం.. గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన నిమ్మకాయల శివ (23 సంవత్సరాలు)విద్యార్థి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ హాస్పిటల్స్ లో ఎక్కడ చూపించిన నయం కాకపోవడంతో కడుపునొప్పి భరించలేక 25వ తేదీన రాత్రి కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్ కి చీరతో ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడు తండ్రి నిమ్మకాయల లింగమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఏప్రిల్ 2న హలో బీసీ..చలో ఢిల్లీ

### -బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందే

### -హలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, మార్చి26, మేజర్ న్యూస్ (సూర్య): బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది..ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి బుధవారం హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హోటల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నామన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు ముట్టడించబోతుందని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లు కేంద్రం ఆమోదిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే



అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలిపెట్టబోమన్నారు. బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం..మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు. మా పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు, విద్యార్థులు, యువకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, అరేగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్, మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్, పంజాల మధు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సెలూన్ కు నిరసనగా సెలూన్ షాపుల బంద్



మల్హర్, మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కార్పొరేట్ సెలూన్ ప్రారంభోత్సవానికి నిరసనగా జిల్లా నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండలంలోని నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లోని సెలూన్ షాపులను మూసి వేసి కార్పొరేట్ సెలూన్ ప్రారంభోత్సవ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్తుల ఉపాధి కొట్టే కార్పొరేట్ సెలూన్లను నాయి బ్రాహ్మణులందరు ఐక్యంగా ఉండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నాయి బ్రాహ్మణ సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ల నిర్వాహనపై అవగాహన

### జాగ్రత్తలు పాటించాలి

### ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి.



తాడ్వాయి మర్చి 26మేజర్ న్యూస్ సూర్య: యాసంగి వరి ధాన్యం కొను గోలు లో జాగ్రత్తలు పాటించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేం దర్ జీ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల యాసంగి వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు,మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,వరి కోత యంత్రాల యజమానులు, పిఏసిఎస్ చైర్మన్ లు, రైతులకు, దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు, ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తేమశాతం చూసుకోవడం ఎలా, రికార్డుల నిర్వహణ ఎలా, చేపట్టాలి.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం వెంటనే మిల్లర్లకు తరలించడంమేల వంటీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పైసల్ హుస్సేన్, మేనేజర్ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, డిపిఎం చౌహాన్,స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు, రెండుమండలాల వ్యవసాయ అధికారులు, కుమార్ యాదవ్,జితేందర్ రెడ్డి, విస్తరణ అధికారులు, దుర్గాప్రసాద్, పిఏసిఎస్ సొసైటీ సీఈవో స్వాతి, డీటిలు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,వరి కోత యంత్రాల యజమానులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## యాక్సిడెంట్ నివారణకు

# యూటర్న్ ల వద్ద చర్యలు





### డీఎస్పీ వెంకటేశ్వర్ రావు

ములుగు రూరల్ , మార్చ్ 26 (మేజర్ న్యూస్ సూర్య) : జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ ఎన్.రవీందర్ తెలిపారు. ములుగు ఎస్‌హెచ్‌వో సీహెచ్.వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో బుధవారం ములుగు మండలం జంగాలపల్లి క్రాస్, పెట్రోల్ బంకు, కాశిందేవిపేట క్రాస్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. యూటర్న్ లవద్ద వచ్చీ పోయే వాహనదారులకు డివైడర్ పై ఉన్న ఇనుప బారికేడ్ ల వల్ల అవతలి వైపు వాహనాలు కనిపించడంలేదని వచ్చిన ఫిర్యాదుల మేరకు వాటిని తొలగించారు. యాక్సిడెంట్ స్పాట్ లను గుర్తించి జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ 163పై ట్రాఫిక్ ఎక్కువగా ఉండే రోడ్లలో ఉండే గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ క్లబ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతీ క్లబ్ కి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ గ్రూప్ లో గ్రామానికి సంబందించిన గ్రామ పోలీసు అదికారి, గ్రామస్థాయి ఉద్యోగులు, రోడ్డుకు ఇరువైపుల ఉండే షాపుల యజమానులు ఉంటారని, అందరూ కలిసికట్టుగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా యాక్సిడెంట్ అయిన విషయం చూసినా, తెలిసినా వెంటనే ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాన్ని కాపాడటంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు



### ఎస్ఐ రేఖ అశోక్

గణపురం రూరల్ మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: ఇతరులను అవమానించే విధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులలో పోస్టులు పెడితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ బుధవారం మండలలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్థులకు సూచించారు అదేవిధంగా గ్రామంలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసినా ఇతరుల పట్ల ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేసినా వాట్స్అప్ స్టేటస్ లు పెట్టినా వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఏ రకమైన సమాచారం ప్రచారం చేసినా గ్రూపు అడ్మిన్ లదే బాధ్యతని గ్రామస్థులకు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్థులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గ్రామస్థులకు ఎలాంటి సమస్య వచ్చినా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ రేఖ అశోక్ ప్రజలకు సూచించారు.



## నర్సరీ లోని ప్రతి మొక్కను కంటికి రెప్పలా చూడాలి

### ములుగు ఏపీ డి వెంకటనారాయణ



వెంకటాపూర్(రామప్ప) మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: ములుగు ఏపీ డి వెంకటనారాయణ బుధవారం రోజు నల్లగుంట, వెంకటాపూర్,లక్ష్మీదేవి పేట గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. అనంతరం నర్సరీలలో మొక్కల వివరాలు, తనిఖీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో పెట్టిన ప్రతి ఒక్క మొక్క చనిపోకుండా చూసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఎలా నడుస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నారగోనిసునీత, ఈసీ జనగాం సురేష్, ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, పంచాయతీ కార్యదర్శులు దుర్గ ప్రసాద్, దామోదర్ ,రమేష్, ఫీల్ అసిస్టెంట్లు పోలోజు రామాచారి, జనగాం సునీత, కేతిరి రాధిక,నల్లబెల్లి భాస్కర్,నర్సరీ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు



వెంకటాపూర్ (రామప్ప) మార్చి 26మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను బుధవారం డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యోగుల జే. ఏ.సి చైర్మన్ వి. లచ్చి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తహసీల్దార్ గిరి బాబు వారికి పుష్ప గుచ్ఛము అందించి స్వాగతం పలికారు. అనంతరం లచ్చిరెడ్డి రామ లింగేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు వారికి ఆలయ పూజారులు స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలను అంద జేశారు. అనంతరం ఆలయ గైడ్ ఆలయ విశిష్టతల గూర్చి, శిల్ప కళా సంపద గురించి లచ్చి రెడ్డి కి వివరించారు. తదనంతరం రామప్ప చెరువు వద్ద కి చేరుకొని చెరువు లో బోటు షికారు చేస్తూ ప్రకృతి అందాలను తిలకించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ మెంబెర్స్, స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా

# అధికారులు శ్రద్ధ వహించాలి



### ఎంపీడీవోలు వెంకటేశ్వర రావు, రాంప్రసాదరావు

రేగొండ/కొత్తపల్లిగోరి, మార్చి 26, మేజర్ న్యూస్(సూర్య) : గ్రామీణ ప్రాంత ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటీ ఎద్దడి లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రేగొండ,కొత్తపల్లిగోరి మండలాల ఎంపీడీవోలు వెంకటేశ్వర రావు, రాంప్రసాద్ రావు లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు రేగొండలోని రైతు వేదికలో ఉమ్మడి మండల గ్రామ పంచాయతీలలో తీసుకోవాల్సిన చర్యలపై మండల అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు మాట్లాడుతూ... ఉమ్మడి మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామంలోని ప్రత్యేకాధికారులు, నీటి సరఫరా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారు ఇళ్ళ పనులు మొదలు పెట్టుకునేందుకు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ను అందరూ చేయించుకొనేలా చూడాలన్నారు. రేషన్ కార్డుల సర్వే ప్రత్యేక ఆప్ ద్వారా పూర్తి చేయాలని కోరారు. గ్రామాల్లోని ప్రజల సమస్యల పట్ల అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులు సక్రమంగా జరిగేలా చూసి, ఉపాధి కూలీలకు పనిపై అవగాహన కల్పించి అనుకున్న లక్ష్యం పూర్తి చేయుటకు అందరూ శ్రమ పడాలని



ఎంపీడీవోలు తెలియజేశారు. ఈ సమావేశంలో వీరితో పాటు రేగొండ మండల ప్రత్యేక అధికారి సునీల్, రేగొండ తహశీల్దార్ శ్వేత రావు, కొత్తపల్లిగోరి తహశీల్దార్ వీరభద్రం, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ ఏఈఈ వెన్నెల, ఆర్డబ్ల్యూఎస్ ఇంట్రా ఏఈఈ సౌజన్య, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ ఏపీవో, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు



### అన్నదానం ఏర్పాటుచేసిన కొండా అభిమానులు

గీసుగొండ మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రఅటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు రాజకీయ వారసురాలు కొండా సుష్మిత పటేల్ (చిట్టక్క) జన్మదినాన్ని కొండా అభిమానులు ఘనంగా నిర్వహించారు. వీరగోని రాజకుమార్,రడం భరత్, మర్రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు డోలే చిన్ని,దౌడు బాబు,గాజర్ల గోపి,రాజబోయిన భిక్షపతి,రవి, గోనే మల్లయ్య,బోనాల అశోక్,సొసైటీ చైర్మెన్ రడం శ్రీదర్,జన్ను రేణుక,బుర్ర కవిత, జష్వంతమ్మ ,ఎంపీటీసీలు వీరారావు, కాగిత బిక్షపతి,ఉప సర్పంచులు ,శ్రీను,శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్,కొమురయ్య, వాంకుడోతు రాజు ,బిక్షపతి బాబు,యాకుబ్,తాళ్లపల్లి అనిల్,శోభన్,కొండ వెంకన్న, బోగిశ్రీను, మాదాసి రాంబాబు, కాగిత అశోక్, దౌడు సునీల్,కోల జగన్,దర్షణాల రాజు, చందన్, బోందాలు, కనకయ్య,మల్లయ్య,రవి,శ్రవణ్,బాలరాజు,మరియు కాంగ్రెస్ నాయకులు,గీసుకొండ మండల యూత్ నాయకులు,కొండా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కొండాగిరి సాయినాథ్ ఆలయం వద్ద కొండా అభిమానులు సుస్మిత పటేల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బండి రాజు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

## గుడుంబా స్థావరాల పై ఉక్కు పాదం మోపుతున్న పాలకుర్తి ఆబ్కారీ సీఐ సంతోష్




పాలకుర్తి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం మల్లంపల్లి దుబ్బ తండలో గుగులోతు విజయ నాటు సారా తయారు చేస్తుందన్న పక్కా సమాచారంతో పాలకుర్తి ఆబ్కారి సీఐ సంతోష్ బుధవారం దాడులు నిర్వహించి 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఆబ్కారి సిబ్బంది పాల్గొన్నారు. అదేవిదంగా పాలకుర్తి మండలం మల్లంపల్లి లచ్చియా నాయక్ తండాలో ప్రొహిబిషన్ – ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారా మరియు గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలన పై పాలకుర్తి ఆబ్కారి సిఐ సంతోష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటు సారా మరియు గంజాయి, డ్రగ్స్ కు యూవత బానిస కావద్దని తద్వారా జీవితాలు నాశనం అవుతాయని తండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారి సిబ్బంది తండా ప్రజలు పాల్గొన్నారు.

## యశోద కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీరెడ్డి..



పాలకుర్తి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు యశోద ఇటీవల మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు,యండి మదార్,మాజీ సర్పంచ్ యాకాంతరావు,పలువురు కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరిపెడ ఏపీవోను బదిలీ చేయాలి

**- డీఆర్డీవో పీడీకి సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి బాలకృష్ణ వినతిపత్రం**



మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరిపెడ మండలం ఏపీవోను మరిపెడ మండలం నుంచి బదిలీ చేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డి ఆర్ డి ఓ పి డి కి బుధవారం వినతి పత్రం అందించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరిపెడ మండలం ఏ పీ ఓ గా విధులు నిర్వహిస్తున్న మంగమ్మ గత 13 సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీలల్లో అందరూ ఏ పీ ఓ లు నాలుగు ఐదు సంవత్సరాలకి ఇతర మండలాలకు బదిలీ అయినారు కానీ మరిపెడ ఏపీవో మాత్రం ఎందుకు బదిలీ కావటంలేదని వినతిలో పేర్కొన్నారు. ఈ మండలం నుండి బదిలీ చేయాలని పలు ఆరోపణలతో కూడిన వినతి పత్రాన్ని అందించినట్లు బాలకృష్ణ తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..!

**లక్ష్మీ నారాయణ పురం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం**

**-అలరించిన విద్యార్థుల విద్యా బోధన**

**-కేరింతలు కొడుతూ సరదాగా గడిపిన చిన్నారులు**

**-విద్యార్థులను ప్రశంసించిన ఉపాధ్యాయులు, గ్రామస్థులు**



పాలకుర్తి మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి అలరించారు. విద్యార్థులు ప్రతిభ కనపర్చిన తీరు ఉపాధ్యాయులను తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. కేరింతలు కొడుతూ చిన్నారి పిల్లలు సరదాగా గడిపారు. మండల విద్యాశాఖ అధికారిగా గుమ్మాల రఘుబాబు , హెచ్ఎంగా బండిపెల్లి దుర్గా ప్రసాద్, గణిత ఉపాధ్యాయురాలిగా పడిశ వర్షిత, బండిపెల్లి స్వస్తిక, తెలుగు ఉపాధ్యాయురాలు గా తూటి సంజన, ఇంగ్లీషు ఉపాధ్యాయునిగా పాము చంద్ర శేఖర్, పరిసరాల విజ్ఞానం ఉపాధ్యాయురాలు గా గుండెవేని నందిని, వ్యాయామ ఉపాధ్యాయుడుగా మజ్జిగ వినయ్ లు తమ వంతుగా ఒక రోజు విధులను నిర్వహించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండి షౌన్ పాషా మాట్లాడుతూ చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులను అభినందించారు. గొప్ప గొప్ప చదువులు చదివి ఇష్టమైన రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులందరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనంత పద్మ, ఎండి షరీఫ్, కృష్ణవేణి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు బండిపెల్లి శారద ఎల్లేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరుమాండ్ల రామకృష్ణకు సముచిత స్థానం కల్పించాలి

**-పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న పేదల డాక్టర్!**

**-కే మ్యాక్స్ ద్వారా విద్య, వైద్యం ,ఆర్థిక రంగాలలో తోడ్పాటు!**

**-గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడిన రామకృష్ణ!**

**-కె మ్యాక్స్ వైస్ చైర్మన్, డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్!**



ఆత్మకూరు: మార్చి 26, మేజర్ న్యూస్ (సూర్య)సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ఉచితంగా,పేద వర్గాలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్ గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ కార్పొరేషన్ పదవిని కానీ ఎమ్మెల్సీగా కానీ నియమించి సముచిత స్థానాన్ని కల్పించాలని కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్)వైస్ చైర్మన్,దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కే మాక్స్ సహకార సంస్థ ద్వారా పేదలకు విద్య,వైద్యం,ఆర్థిక,ఉపాధి రంగాలలో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. గడచిన అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి రామకృష్ణ కృషి చేశారని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు, ప్రజాప్రతినిధులు ఆయనకు పదవి రావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే మాక్స్ సభ్యులు మాదాసి రాజు,మాదాసి నవీన్,బిరు లక్ష్మణ్, జన్ను శ్రీకాంత్,పోలెపాక అనిల్,మాదాసి సిద్ధార్థ, మాదాసి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల భారాన్ని తగ్గించాలి..

**- 500 కలిగిన జనాభాను మున్సిపాలిటీలో కలపడం.**

**- తండాలను పట్టణ కేంద్రాలను ఒకే కోణంతో చూడడం సరైనది కాదు**

**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**



మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో పెంచిన పన్నుల భారాన్ని తగ్గించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని జరిగిన మండల కమిటీ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మరిపెడను ఏకంగా మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం తదనంతరమే తన స్వార్థ రాజకీయాల కోసం పన్నులు పెంచడం తో కొంతమందికి భారంగా మారిందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పన్నులు పెంచడంతో పట్టణ ప్రజలు తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. 500 జనాభా కలిగిన తండాలను పంచాయతీలు చేయకుండా మున్సిపాలిటీలో యాడ్ చేసి తండాలను పట్టణ కేంద్రాలను ఒకే కోణంతో చూడడం సరైనది కాదన్నారు. 2017 ఏర్పడిన మున్సిపాలిటీ తండాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న చందంగా ఉందని ఆరోపించారు. అంతేకాక గతంలో వచ్చిన నిధులు మున్సిపాలిటీకి ఖర్చు పెట్టిన వివరాలను బహిర్గతం చేయాలని అధికారులను కోరారు. మున్సిపాలిటీ వచ్చిన నిధులన్నీ అభివృద్ధి చేయకుండానే ఎవరి జేబులోకి వెళ్ళాయో పట్టణ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెంచిన ఇంటి పన్ను ఆదాయ పన్ను భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉంటే పట్టణంలో కొన్ని వార్డులలో మంచినీటి కొరత ఏర్పడుతుందని మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందటం లేదని అధికారులు స్పందించి తాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య,మండల కమిటీ సభ్యులు కందాల రమేష్,కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్,దొంతు మమత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



పాలకుర్తి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రాన్ని జనగామ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె మల్లికార్జున రావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని తల్లి శిశువు మరణాలను తగ్గించాలని అన్నారు. కుక్క కాటు, పాము కాటు, తేలు కాటు కు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండా ప్రతి సెంటర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అలాగే మందులు అందుబాటు లో ఉండాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు

### - మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్



మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):వ్యవసాయ రంగంలో మహిళలకు చేయూత అందించేందుకు వారికి సబ్సిడీపై సాగు యంత్రాలను అందిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వ్యవసాయ అధికారి వీరాసింగ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ఎంఏఎస్) 2024-25 పథకము ద్వారా,వివిధ వ్యవసాయ పనిముట్లకు, మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది దరఖాస్తు చేయు మహిళా రైతులు, వారి పేరు మీద భూమిపట్టాదారు పాస్ బుక్కు కలిగి ఉండాలన్నారు. ట్రాక్టర్ పనిముట్ల కోసం అయితే,ట్రాక్టర్ ఆర్ సి, ఆధార్ కార్డు జిరాక్స్ తో వ్యవసాయ యంత్రీకరణ దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మహిళా రైతులలో సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందనీ, మరిపెడ మండలంలో సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానియేషన్ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, మరిపెడ మండలమునకు ఈ క్రింద తెలిపిన పనిముట్లకు 50 శాతం సబ్సిడీ మీద దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.పవర్ స్ప్రేయర్లు మొత్తం 05( జనరల్ కేటగిరి 3,ఎస్సీ కేటగిరి 1,ఎస్టీ కేటగిరి 1),బ్యాటరీ స్ప్రేయర్లు 04 ( జనరల్ 4 ),రోటవేటర్స్ 04 ( జనరల్ 3,ఎస్సి 01,), కల్టివేటర్లు/ ఎంబి ప్లవ్/డిస్క హారో 03 ( జనరల్ 2,ఎస్టి 1 ), పవర్ వీడర్ 1(ఎస్టి),పవర్ టిల్లర్ 1(జనరల్),స్ట్రా బైలర్ 1(ఎస్సీ) గా ఉన్నాయన్నారు. ఈనెల 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలు పేర్కొన్నారు.

# భారత లౌకిక దేశంలో క్రైస్తవ్యం మతం కాదు శాంతియుత మార్గం.

### పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

### జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య (మాదిగ )



కొత్తగూడ మార్చి 26 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడమండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణానికి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపెల్లి యాకయ్యమాదిగ మాట్లాడుతూ భారతదేశం ఒక లౌకిక దేశం భారతదేశానికి స్వతంత్రం రాకముందు నుండి క్రైస్తవ సంఘాలు సంస్థలు మరియు సమాజం లో కుల మత పేద ధనిక మేధావి నిరాక్షరాశులనే భేదం లేకుండా అందరి మధ్య నిస్వార్థంగా వైద్య విద్య మరియు సామాజిక రంగాలలో ప్రభుత్వంతో సమానంగా అఖండ సేవలందిస్తున్నాయి ఈనాటికి బాధ్యత మైన క్రైస్తవ సమాజం నిస్వార్థ సేవలు అందిస్తూనే ఉంది స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా క్రైస్తవ సమాజంపై హత్యలు అత్యాచారాలు మాత్రం మారలేదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్ 14, 15, 25 (1) అధికరణాలను అనుసరించి దేశంలోని పౌరులందరికీ తమకిష్టమైన మతాన్ని స్వీకరించే స్వేచ్ఛను కల్పించింది కానీ కొంతమంది రాజకీయ స్వార్థపరులు రాజ్యాంగ చట్టాలను ఉల్లగించి తమ స్వార్థం కోసం మత రాజకీయాలు కుల రాజకీయాలు చేస్తూ శాంతియుతంగా ఉన్నటువంటి భారతదేశాన్ని అశాంతి యుతంగా మారుస్తున్నారు మొన్న మణిపూర్ ఘటన లో కూడా ఆడ మగ పిల్ల పాపలు అనే తేడా లేకుండా చిత్రహింసలకు గురి చేశారు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా పాస్టర్ ప్రవీణ్ పగడాల ను హత్య చేసి కొట్టి పడేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించి కేసును తప్పుదోవ పట్టించేవిధముగావ్యవహరిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ డెడ్ బాడీని పోస్టుమార్టం చేసి రిపోర్టులు న్యాయబద్ధంగా ఈయకపోతే క్రైస్తవ సమాజం శాంతియుతం మానుకొని శాంతి భద్రతలకు ఆటంకం కలిగే అవకాశాలు ఉన్నాయి కనుక పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం వెనుక దోషులు ఎవరైతే ఉన్నారో వారికి చట్టపరమైన శిక్ష పడే విధంగా ఆంధ్ర రాష్ట్ర డిజిపి హెూం శాఖ మంత్రి అనిత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు గార్లు మానవిక కోణంలో విచారణ జరిపి పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి తాళ్ళపెల్లి ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మిడతపల్లి విక్రమ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి గుడెల్లి రవి, ఎర్ర రామచంద్రు, మచ్చ రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రాణం కంటే సృష్టిలో ఏది విలువైంది కాదు

### - ఆత్మహత్యలు....వద్దు జీవితం ముద్దు....

### - మరిపెడ సిఐ రాజ్ కుమార్

### - ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

### - కమిటీ చైర్మన్ అశోక్




మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ముందుకు సాగాలని ఆత్మహత్యలకు పాల్పడవద్దని మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మరిపెడలో ఆత్మహత్యల నివారణ కమిటీ,సైకాలజిస్ట్ ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలను సీఐ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆపద సమయాల్లో తోటి వారితో కష్టాలను పంచుకుని పరిష్కార మార్గాలను అన్వేషించుకుని ముందుకు సాగాలన్నారు. తమనే నమ్ముకుని ఉన్న కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని అవరోధాలను చేధించుకుంటూ పోవాలన్నారు. ప్రాణం కంటే సృష్టిలో ఏది విలువైంది కాదని,డబ్బు కేవలం సౌకర్యాలను కల్పిస్తుందే కానీ ఎంత డబ్బు ఇచ్చినా ప్రాణాన్ని తిరిగి తీసుకురామన్నారు. అంతటి విలువ కలిగిన ప్రాణాన్ని తీసుకోలన్నా ఆలోచన రానివ్వకుండా సమస్య సాధనకు ఆలోచిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ సమాజానికి చేస్తున్న సేవను మెచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ ఇన్ స్పెక్టర్ సతీష్,సూరత్ తెలంగాణ ఉద్యమకారుడు మచ్చ వీరన్న,భారతి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి



### - మరిపెడ తహసీల్దార్ డి. సైదులు,ఎంఈవో అనితా దేవి

మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తోందని,అందులో భాగంగానే గురుకులాల్లో కాస్మొటిక్ ఛార్జిలు,మెస్ ఛార్జిలు పెంచిందని మరిపెడ తహసీల్దార్ డి. సైదులు అన్నారు. బుధవారం మరిపెడ ఎంఈవో అనితా దేవి ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాలలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వంటశాల సామాగ్రిని ఆయన ఎంపీడీవో విజయతో కలిసి ఆయా పాఠశాలలకు అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటుగా పరిపూర్ణమై ఆరోగ్యానికి కావల్సిన పౌష్టికాహారాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. అందులోభాగంగానే వంటశాల్లో సామాగ్రి కొరత లేకుండా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు విడత లవారీగా సామాగ్రి అందిస్తున్నామన్నారు. అనంతరం ఎంఈవో అనితాదేవి మాట్లాడుతూ మరిపెడ మండలలోని 38 పాఠశాలలకు పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి 10,20,30,50 కేజీల గిన్నె ఒకటి,5 కేజీల కూర గిన్నెలు మూడు,స్టీల్ డబ్బాలు 5,స్టీల్ బకెట్స్ 3,స్టీల్ గంటెలు 3, సాంబారు గంటెలు 2,అన్నం కలిపే కపుగిరి 1 మంజూరు అయ్యాయని,వీటిని ఆయా ప్రధానోపాధ్యాయులకు, ఎండీఎం నిర్వాహకులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సోమ్లాల్,ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## బీమా సొమ్ము

## రూ.20 లక్షలు అందజేత



కేసముద్రం, మార్చి 26: కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండా మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా అతను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసముద్రం బ్రాంచ్ నందు రెండు లక్షల ప్రమాద బీమా చేయడంతో ఆ పథకం ద్వారా మంజూరైన రూ.20 లక్షల బీమా క్లెయిమ్ చెక్కును మృతుడు వెంకన్న భార్య కళ్యాణికి బుధవారం అందజేశారు.వెంకన్న కేసముద్రం ఎస్బిఐలో తన ఖాతా ద్వారా వెయ్యి రూపాయలు చెల్లించి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకంలో చేరినట్లు ఎస్బిఐ డిజిఎం గన్ శ్యామ్ సోలంకి, ఆర్ ఎం షేక్ అబ్దుల్ రహీం, స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, జనరల్ ఇన్సూరెన్స్ క్లస్టర్ మేనేజర్ దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ పథకంలో చేరి ప్రమాదంలో మరణించడం వల్ల వెంకన్న నామిని అయిన భార్య కల్యానికి బీమా సొమ్ము చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతా ద్వారా ప్రమాద బీమా పథకంలో చేరడం వల్ల ఆపత్కాలంలో కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని చెప్పారు.

### సర్వమతాల సారం ప్రజా హితమే

### - కాంగ్రెస్ జిల్లా నాయకులు

### ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి



మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):సర్వ మతాల సారం ఒక్కటే అని,అంతా కలిసి మెలసి సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తొమ్మిదో వార్డులోని ఫాతిమా మసీదులో రంజాన్ నెల ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు వేసవిలో కఠోరమైన రంజాన్ ఉపవాస దీక్షలు ఉంటూ భక్తి శ్రద్ధలతో అల్లాహ్ ను ప్రార్థిస్తుంటారన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని వర్గాల సమ్మేళనమని,అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు.కుల మతాలకు అతీతంగా అంతా కలిసి పండుగలు జరుపుకోవాలని,వచ్చే ఈద్ ను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ పాషా,షేక్ ఖాదర్ బాషా,షేక్ అఫ్జల్,మహ్మద్ అఫ్సర్, అజీజ్,సర్వర్,యాకుబ్ పాషా,కాంగ్రెస్ నాయకులు కొండం దశరథ,పానుగోతు రాంలాల్,గంధసిరి అంబరీష, గుండగాని వెంకన్న, అలువాల ఉపేందర్, భిక్షపతి,నల్లు శ్రీకాంత్ రెడ్డి, గుండగాని సుందర్,కుడితి నరసింహారెడ్డి,గిరిపురం లింగయ్య,వార్డు నాయకులు కారంపూడి ఉపేందర్, వెంకన్న,జాని,సోమన్న,షేక్ జాని,యల్లయ్య,షబ్బీర్, లింగయ్య,కొమ్ము భరత్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

# అన్ని ఉద్యమాలకు ఐలమ్మే స్ఫూర్తి

### -ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి



పాలకుర్తి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య)వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆమె మొట్ట మొదటి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, ఆమెపై రూపొందించిన డాక్యుమెంటరీని చిత్రీకరించారు. ఆ తరువాత వచ్చే నెల 2వ తేదిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికి ఆదర్శం అని పాశం యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు ఐలమ్మ. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమెనే స్ఫూర్తి. ఉద్యమ పోరాటాల్లో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ. ఆ మహనీయురాలిని స్మరించుకోవటం గొప్ప అవకాశం అని పాశం యాదగిరి అన్నారు.ఐలమ్మ పోరాట ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగాలని డిమాండ్ చేశారు. బడుగులు, బలహీన వర్గాలకు ఐలమ్మ చరిత్రను తెలపాలి అన్నారు. చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడ్డాక.. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని, వారి విగ్రహాలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడమే కాదు వారి చరిత్రను ప్రతి ఒక్క విద్యార్థికి తెలిసేలా%ో% చర్యలు తీసుకోవాలన్నారు. ఐలమ్మ ఆకాంక్షలను నిత్యం ముందుకు తీసుకెళ్లటంలో, పేదలు, బడుగుల కోసం పరితపించిన ఐలమ్మ ఆశయాలను కొనసాగించటమే ఆమెకు మనమిచ్చే ఘన నివాళి అని పాశం యాదగిరి అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ నిర్మాత డా.రవికాంత్, దర్శకురాలు డా. సంధ్య, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డా.రాపోలు సత్యనారాయణ, డా. మార్గం లక్ష్మీ నారాయణ, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, సామాజిక ఉద్యమకారులు మాచర్ల సారయ్య, గుమ్మడి రాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, మార్గం సాయి సందీప్ తేజ, ఈదునూరి మదార్, సంగి వెంకన్న యాదవ్, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల మంజుల, చిట్యాల యాకయ్య, చిట్యాల సంపత్, చిట్యాల శ్వేత, చిట్యాల కొండయ్య, చిట్యాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సమితి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఏంతో మేలును చేకూరుస్తున్నాయి

### - ప్రభుత్వ వైద్య అధికారి గుగులోత్ రవి



మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య):ప్రగతి సేవా సమితి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలును చేకూరుస్తున్నాయని మరిపెడ మండల ప్రభుత్వ వైద్య అధికారి గుగులోత్ రవి అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్లలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ,ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రభుత్వ వైద్యాధికారి గుగులోత్ రవి,ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతో పాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.శిబిరంలో 96 మందిని పరీక్షించగా 42 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు,తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుస్మిత, శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ అమర్నాథ్,ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్,అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి,మరిపెడ కో ఆర్డినేటర్ బాషిపంగు వీరబాబు,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్,యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోత్ విజయ, చిల్లంచర్ల కో ఆర్డినేటర్ అలువాల మంజుల, గాలివారిగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, తాళ్ళఊకల్ కో ఆర్డినేటర్ మట్టే మహబూబ, అమృనాయక్ తండా కో ఆర్డినేటర్ ఏడెల్లి సునీత, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది,అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు,మండల నలుమూలల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పెద్దకోడెపాక గ్రామ శాఖ అధ్యక్షునిగా రమేష్



శాయంపేట, మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాలతో మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా సునాసి రమేష్, ఉపాధ్యక్షులుగా ఫైండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దాసరి రవి, కోశాధికారిగా ఫైండ్ల ఐలయ్య, కార్యదర్శి గా వేములపల్లి కుమారస్వామి, యూత్ అధ్యక్షులుగా కోకిల రవి కిరణ్, ఉపాధ్యక్షులుగా ఫైండ్ల భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా నాగేల్లి సురేష్ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి మరింత కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శాయంపేట మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం,గోవిందా పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, గడిపె విజయ్, ధైర్యంపల్లి కరణ్ బాబు, సావుళ్ళ కిష్టయ్య, కోకిల తిరుపతి, రవి, అమ్మ అశోక్, రవి,ఫైండ్ల శంకర్, రాజయ్య,చిట్టి రమేష్, కుక్కల గణేష్, చింతల శ్రీనివాస్, కోకిల రాజేష్, చెక్క రఘుపతి, చీరాలు, ముల్కనూరి చంద్రమౌళి, మంద రాజు, కుక్కల సదయ్య, ముజిగిరి వేణు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు,ఆట వస్తువుల పంపిణీ..





కేసముద్రం, మార్చి 26:జిల్లా క్యాబినెట్ కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో కేసముద్రం స్టేషన్ లోని చిరు వ్యాపారులకు వేసవిలో ఎండ తగలకుండా ఉండటం కొరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద గొడుగులు పంపిణీ చేశారు. అదేవిధంగా తాళ్లపూసపల్లి హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు క్రికెట్ కిట్టు, క్యారం బోర్డు, వాలీబాల్, చెస్ ,షటిల్ బ్యాడ్మింటన్ తో పాటు పరీక్ష ప్యాడ్లు, స్కిప్పింగ్ తాళ్లు ,డిక్షనరీలను క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్ అధ్యక్షతన అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి, ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ,చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,పాస్ట్ ప్రెసిడెంట్ పాస్ట్ జెర్సీ చిత్ర యాకాంతం గౌడ్ , యర్నం శ్రీరాములు, సభ్యులు మారం సమ్మిరెడ్డి, చింత కర్ణాకర్, మడిపెద్ది వెంకటేష్,ఇన్చార్జి హెచ్ఎం నరేష్,గోపి, వీరస్వామి తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి గురుకుల బాలికల పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీ





ఇనుగుర్తి, మార్చి 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నామని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో విద్యార్థులకు త్రాగునీరు, ఇతర అవసరాల లోటు లేకుండా చూసుకోవాలని అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ కి సూచనలు ఇచ్చారు. తనఖీ అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్,డిప్యూటీ తాహశీల్దార్ తోట శ్రీనాథ్,ఐలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ శిశు మందిర్ స్కూల్ లో ఓపెన్ హౌస్,సైన్స్ ఫెయిర్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



హసన్పర్తి, మార్చి26, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి 66వ డివిజన్ నేతాజీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పిల్లల సృజనాత్మక కలలను వెలికితీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్ గారు, హసన్పర్తి ఎంఈఓ శ్రీ ఈ రాజిరెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, మేకల హరిశంకర్, చాకిళం రాజేశ్వర్ రావు,మట్టెడ సుమన్, పెద్దమ్మ శ్రీనివాస్, శీలం బిక్షపతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల రమేష్ దశదినకర్మకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

గూడూరు మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని దేవాలయం వీధివాసి ఇండ్ల రమేష్ దశదిన కర్మ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకులోత్ కొమ్మల నాయక్ హాజరై ఇండ్ల రమేష్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి.మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ వీరస్వామి.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. గూడూరు మండల కార్యదర్శి సూర గంగయ్య. రాస మల్ల రాములు. మాజీ వార్డు మెంబర్ సుధాకర్. పేరాల సురేందర్. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. తంగళ్ళపల్లి కృష్ణ. చప్పట్ల రాము. శివరాత్రి శ్రీను. నాగేల్లి



వీరస్వామి.మండల శ్రీను. జీలుగుల వెంకన్న. యాకుబ్ వాంకుడోత్ సోమన్న. బత్తుల వెంకన్న. పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన కేసముద్రం పట్టణ అధ్యక్షుడుగా సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్

కేసముద్రం మార్చి 26: కేటీఆర్ సేన కేసముద్రం పట్టణ అధ్యక్షుడిగా సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్ ను నియమిస్తూ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని,తెలంగాణ కెసిఆర్ నాయకత్వంలోనే పచ్చని మాగానిగా ఉండేదని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలనలో ఎడారిలా మారిందని అన్నారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మేంగని మనోహర్,మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఓలం చంద్ర మోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్, మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటము శ్రీనివాస్,పట్టణ



అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్, పోలేపాక రాజు ,నవీన్ యాదవ్ , రాకేష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కేసముద్రం పట్టణ వ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# మహిళా రైతులకు 50 శాతం రాయితీ తో వ్యవసాయ పనిముట్లు

### భూమి కలిగిన మహిళ రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్.

కొత్త గూడ, మార్చి 26,(మేజర్ న్యూస్(సూర్య).వ్యవసాయ రంగంలో మహిళలకు చేయూత అందించేందుకు వారికి సబ్సిడీపై సాగు యంత్రాలను అందిస్తున్నట్లుమహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ఎంఏఎస్) 2024-25 పథకము ద్వారా,వివిధ వ్యవసాయ పనిముట్లకు, మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.దరఖాస్తు చేయు మహిళా రైతులు, వారి పేరు మీద భూమిపట్టాదారు పాస్ బుక్కు కలిగి ఉండాలన్నారు. ట్రాక్టర్ పనిముట్ల కోసం అయితే,ట్రాక్టర్ ఆర్ సి, ఆధార్ కార్డు జిరాక్స్ తో వ్యవసాయ యంత్రీకరణ దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మహిళా రైతులలో సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందనీ, కొత్త గూడ మండలంలో సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానియేషన్ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, కొత్త గూడ మండలమునకు ఈ క్రింద తెలిపిన పనిముట్లకు 50 శాతం సబ్సిడీ మీద దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.పవర్ స్ప్రేయర్లు మొత్తం 05( జనరల్ కేటగిరి 04,ఎస్సీ కేటగిరి 01),బ్యాటరీ స్ప్రేయర్లు 06 ( జనరల్ కేటగిరి 04, ఎస్సీ01, ఎస్టీ 01 ),, ట్రాక్టర్ రోటవేటర్స్ 03 ( జనరల్ 02,ఎస్సి



01,), ట్రాక్టర్ తో ఎరువులు విత్తనము వేయు యంత్రము,01,(జనరల్ 01),ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు,కల్టివేటర్లు/ ఎంబి ప్లవ్/డిస్క హారో 04 ( జనరల్ 03, ఎస్సీ 01 ), వరిగడ్డి చుట్టలు చుట్టే యంత్రం 01(జనరల్ 01) గా మొత్తం పనిముట్ల సంఖ్య 20 మొత్తం సబ్బిడి విలువ రూపాయలు, మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట ఎనభై రూపాయలు ఉన్నాయన్నారు. ఈనెల 28వ తేదీలోపుదరఖాస్తుచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ అన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు ఒక వరం

### కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ



కేసముద్రం, మార్చి 26:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ను తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసు కోవాలని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కోరారు. మహిళలకు కుట్టు మిషన్లు,కిరాణం షాపు, బ్యాంగిల్ స్టోర్,బ్యూటీ పార్లర్ తో పాటు ఇతర అవకాశాలు ఉన్నాయని, పురుషులకు సైతం ఫోటో స్టూడియో, వాటర్ ఫిల్ బైక్ కు సంబంధించినవే గాక ఇంకా ఇతరత్రమైనవి చాలా ఉన్నాయని అవి కూడా తెలుసుకొని మీరు ఏదైతే వృత్తిని ఎంచు కుంటారో,ఏదైతే వ్యాపారాన్ని చేయాలను కుంటున్నారో ఆ వ్యాపారం పెట్టుకొని మీ కుటుంబ అభివృద్ధి కోసం పాటుపడాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు.ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని ఎస్టీ,ఎస్సీ బీసీ,మైనార్టీలు, క్రిస్టియన్స్ సైతం దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం నిరుద్యోగులకు కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సమ్మయ్య గౌడ్ కోరారు. నిరుద్యోగ యువతీ,యువకులు, మహిళలు ,పురుషుల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి చిలువేరు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు, రైతులు దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామినాథ్



పెద్దవంగర, మార్చి 26, (సూర్య న్యూస్)వ్యవసాయ యాంత్రీకరణ పథకం సబ్మిషన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ ద్వారా రైతులకు రైతుపై వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం అందించనున్నదని మండల వ్యవసాయ అధికారి స్వామినాథ అన్నారు మండలంలోని ఉన్న రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ ఎమ్ ఏ ఎమ్) 2024-25 పథకము ద్వారా, వివిధ వ్యవసాయ పనిముట్లకు, మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. దరఖాస్తు చేయు మహిళా రైతులు, వారి పేరు మీద భూమిపట్టాదారు పాస్ బుక్కు, మరియు, ట్రాక్టర్ పనిముట్ల కొరకు అయితే, ట్రాక్టర్ ఆర్ సి, ఆధార్ కార్డు, జిరాక్స్ తో వ్యవసాయ యంత్రీకరణ దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ అధికారి( రైతు వేదిక పెద్దవంగర) కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు. మహిళా రైతులలో సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మండలంలో సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, మండలమునకు ఈ క్రింద తెలిపిన పనిముట్లకు 50 శాతం సబ్సిడీ మీద దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 1) పవర్ స్ప్రేయర్లు మొత్తం 05( జనరల్ కేటగిరి 4, ఎస్సీ కేటగిరి 1)2) బ్యాటరీ స్ప్రేయర్లు: 05( జనరల్ 4 , ఎస్టీ 1)3) ట్రాక్టర్ రోటవేటర్స్ :03 జనరల్ 2, ఎస్టీ 01)4) ట్రాక్టర్ తోఎరువులు, విత్తనము వేయు యంత్రము :01( జనరల్ 01)5) ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు. కల్టివేటర్లు ఎంబి ప్లవ్,డిస్క హారో :04.( జనరల్ 3, ఎస్సీ 1) మొత్తం పనిముట్ల సంఖ్య 18 మొత్తం సబ్సిడీ విలువ. రూపాయలు. 221635=00.ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 27/3/2025 వరకు అవకాశం ఉన్నదని తెలియజేశారు.

# విద్యారంగ సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్

### విద్యార్థులపై చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్




శాయంపేట, మార్చి 26, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా, విద్యార్థులను చిన్న చూపు చూస్తూ,విద్యారగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం న్నర కావస్తున్నా ఇప్పటివరకు విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో అతి తక్కువ నిధులను కేటాయించి విద్య రంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. విద్యార్థులు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తూ విద్యా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో 7200 కోట్ల స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా పెండింగ్లో ఉన్నాయని, పేద మధ్యతరగతి కుటుంబ విద్యార్థులు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతుందని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖకు వెంటనే మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో సరైన మౌలిక సదుపాలను కల్పించాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నా కార్యక్రమాలను చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, సాయికుమార్, అఖిల్, కన్నారావు, సన్నీ, శశాంక్, మంద అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలమందల రామస్వామి ప్రధమ వర్ధంతికి

## హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్



గూడూరు మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్ తండ్రి ఎలమందల రామస్వామి ప్రధమ వర్ధంతి కి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బంకులోత్ కొమ్మాలునాయక్ హాజరై చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. గూడూరు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు.మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ వీరస్వామి.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. గూడూరు మండల కార్యదర్శి సూర గంగయ్య. రాస మల్ల రాములు. మాజీ వార్డు మెంబర్ సుధాకర్. పేరాల సురేందర్. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. తంగళ్ళపల్లి కృష్ణ. చప్పట్ల రాము. శివరాత్రి శ్రీను. నాగేల్లి వీరస్వామి.మండల శ్రీను. జీలుగుల వెంకన్న. యాకుబ్ వాంకుడోత్ సోమన్న. బత్తుల వెంకన్న. పాల్గొన్నారు.

# ఆశాల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన



ఇనుగుర్తి, మార్చి 26, మేజర్ న్యూస్ (సూర్య): ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిన దానిని ఖండిస్తూ బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిఐటియు అనుబంధం ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు బూర లక్ష్మి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ఆశాల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆశాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఆశలను ఎక్కడికక్కడ నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కారం అయితయని తమ గోడు వినిపించడానికి చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఆశలను నిర్బంధించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం రమా, సిహెచ్ శ్రీలత ,జి అరుణ, జి లలిత, జి రాధా ,ఎం సుజాత, బి కవిత, ఎస్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మున్నూరుకాపు సంఘం ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, మార్చి 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవలే గుండెపోటుతో మరణించిన మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకన్న కుటుంబాన్ని బుధవారం మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం సభ్యులు పరామర్శించారు. అనంతరం సంఘం తరపున 5000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో

ఇనుగుర్తి మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగిళి శ్రీను, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్,కోశాధికారి ఆది చందు, ఇనుగుర్తి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కొణతం నరేందర్, అయ్యగారిపల్లి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మలిశెట్టి రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఘాతానికి గుర్రైగౌడుగేదె మృతి



నెల్లికుదురుమార్చి 26 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మేచరాజుపల్లి గ్రామ రైతుకోటగిరి కిరణ్ కిచెందిన గౌడు గేదెబుధవారంఆ గ్రామ మసీదుదగ్గర కరెంటుస్తంభం వద్ద ఉన్న పచ్చిక బయళ్ళనుమేస్తూకరెంటు తీగతగలడంతోవిద్యుత్ ఘాతానికి లోనై గౌడ్ గేదె మృతి చెందిందనిఆవేదన వ్యక్తం చేశారు.గేదె సుమారు 60 వేల రూపాయల విలువగలదని,గేదెమృతి చెందడంతో ఏమి చేయాలో అర్థంకాకఅయోమయ స్థితిలో ఉన్నామనికన్నీరు మున్నీరయ్యారు.విద్యుత్ అధికారులు కరెంటు స్తంభాల చుట్టూఎటువంటి రక్షణ తడకలుపెట్టకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రభుత్వం స్పందించిఆదుకోవాలని అన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన భాష బోయిన శ్రీకాంత్ ను పరామర్శించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): మండల యూత్ కాంగ్రెస్ నాయకులు భాష బోయిన శ్రీకాంత్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ వీరస్వామి.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. గూడూరు మండల కార్యదర్శి సూర గంగయ్య. రాస మల్ల రాములు. మాజీ వార్డు మెంబర్ సుధాకర్. పేరాల సురేందర్. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. తంగళ్ళపల్లి కృష్ణ. చప్పట్ల రాము. శివరాత్రి శ్రీను. నాగేల్లి వీరస్వామి.మండల శ్రీను. జీలుగుల వెంకన్న. యాకుబ్ వాంకుడోత్ సోమన్న. బత్తుల వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మచ్చలేని మనిషి సంతోషమ్మ

### -పదవీ విరమణ సభలో తాహాసిల్దార్ డి సైదులు



మరిపెడ,మార్చి, 26,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేసిన సంతోషమ్మ విధినిర్వహణలో మచ్చలేని మనిషిగా ఉన్నారని ఆమె పదవి విరమణ పొందుతున్న సందర్భంగా బాధగా ఉన్న ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందక తప్పదని మరిపెడ తహసిల్దార్ డి సైదులు అన్నారు. బుధవారం అటెండర్ బేతమల్ల సంతోషమ్మ పదవి విరమణ ఫంక్షన్ తాహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించి పూల బొక్కే అందించారు. తన భర్త చనిపోయిన తర్వాత తర్వాత ఉద్యోగంలో చేరిన సంతోషమ్మ వివిధ మండలాలలో సేవలందించారని తెలిపారు. ఆమె క్రమశిక్షణ, చైతన్యం పిల్లలని కాకుండా మా కార్యాలయంలో సిబ్బంది సైతం ఆమెను చూసి నేర్చుకున్నారన్నారు. సంతోషమ్మ జీవితం సంతోషంగా గడవాలని కోరుకుంటూన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ క్లైమేట్, మరిపెడ డిప్యూటీ తహసిల్దార్ సుచిత్ర, ఆర్ ఐ ఆర్ శరత్ చంద్ర, రిటైర్డ్ ఉద్యోగులు మాణిక్యం, వివేకానంద, కార్యాలయం సిబ్బంది, కుటుంబ సభ్యులు, సంతోషమను ఘనంగా ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన వాంకుడోత్ కొమ్మలు నాయక్





గూడూరు మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంకలోత్ కొమ్మల నాయక్ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు చేస్తూ మండలంలోని రంజాన్ సందర్భంగా ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులకు బుధవారం రోజున ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టే వెంకన్న. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి.మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. గూడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధులి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య. గూడూరు టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్.మండల కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. శివరాత్రి శ్రీను. మటన్ కుమార్. మండల ఉపేందర్.మండల రామచంద్రు. మండల శ్రీను. జీలుగుల వెంకన్న. గోనె శోభన్ బాబు. నాగలి వీరస్వామి. రాచర్ల నాగయ్య. వాంకుడోత్ సోమన్న. వాంకుడోత్ శ్రీను. రాంప్రసాద్. కంచ వెంకన్న. మునిగేళ్ల ప్రశాంత్. కంచ మల్లేష్. యూత్ కాంగ్రెస్ నాయకులు బెజ్జం మధుకర్ కురింద కళ్యాణ్. భాను. వారితోపాటు ముస్లిం పెద్దలు

కాసిం మెకానిక్. సలీం సెట్. కరీం. ఇంతియాజ్ అలీ. షాజహాన్. సలీం. అంకుష్. రహీం. ఖాదిర్. హమ్జత్.ముస్లిం సోదరులు యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మజాదేవి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు





దేవరుప్పుల మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలో బుధవారం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు వినయ్ తుమ్మలపల్లి మాతృమూర్తి పద్మజాదేవి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ యూత్ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మండల విద్యాధికారి కళావతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.మండలంలోని పాఠశాలలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కో- ఆర్డినేటర్ శ్రీనివాస్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం విష్ణు హెచ్ఎంలు లలిత రమేష్ మార్పు సొసైటీ జిల్లా అడిషనల్ కో-ఆర్డినేటర్ తోడేటి అంజనేయులు గ్రామ యూత్ అధ్యక్షులు వర్రె సతీష్ శ్రీనివాస్ నరేష్ పాఠశాల ఉపాధ్యాయులు సుర్జిత్ మాధవి సత్తయ్య అంగన్వాడి టీచర్లు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువల నిర్మాణానికి రైతులు సహకరించాలి ఆర్డీవో రమేష్ రాథోడ్



భీమదేవరపల్లి, మార్చి 26(మేజర్ న్యూస్ సూర్య):గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి రైతులు సహకరించాలని ఆర్డీవో రమేష్ రాథోడ్ అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ నుంచి సాగునీరు అందించేందుకు భీమదేవరపల్లి మండలంలో కాల్వల నిర్మాణం చేపట్టనున్న ముత్తారం, మల్లారం, ఎర్రబెల్లి గ్రామాల్లో భూ సేకరణకు బుధవారం ఆర్డిఓ రమేష్ రాథోడ్ గ్రామసభలు నిర్వహించి, రైతుల అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. భూ సేకరణ పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రైతులకు సూచించారు. ఇంజనీర్ల సూచనల ద్వారానే కాలువల అలైన్మెంట్ జరుగుతుందన్నారు. కాలువల వల్ల జరిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కాగా నేడు ముల్కనూర్, గట్లనర్సింగాపూర్, వంగర గ్రామాల్లో భూ సేకరణకై రైతులతో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇరిగేషన్ డిప్యూటీ ఈ ఈ చైతన్య, ల్యాండ్ ఆక్యుపేషన్ సూపర్వైజర్ రాజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, రాజు, పంచాయతీ కార్యదర్శులు సంపత్, రాజు, రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల సేవలు అభినందనీయం





### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ -ఫ్లాస్కులను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్, ఐపీఎస్ ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఫ్లాస్కులను పంపిణీ చేసి, వారి అంకితభావాన్ని ప్రశంసించారు.ప్రత్యేకముగా శాలువాతో సన్మానించారు. అండర్ బ్రిడ్జి మూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీసు సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను ప్రదర్శించారు. వారి సేవలను గుర్తించి, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారు. వారి సేవలు అభినందనీయమైనవి" ఈ ఎండాకాలం లో సూర్యుడి తాపాన్ని ఎదురుకుంటూ విధులు నిర్వహించడం చాలా కష్టం అని అన్నారు. నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్బనికి తగ్గట్టు విధులు నిర్వహించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి సీఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు అనిల్, నాగేశ్వరావు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పాలకుర్తి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ గౌరవ సలహాదారు కోడూరు శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ నూతన తెలుగు సంవత్సరాది విశ్వా వసు సంవత్సర తెలుగు తిధులతో కూడిన డైరీ నీ బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అర్చక ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని,ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు చెయ్యాలని జేఏసీ కన్వీనర్ డి.వి.ఆర్ శర్మ కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.తెలుగు తిదులతో కూడిన డైరీ తయారు చెయ్యడం ఛాల శుభ పరిణామం అని అర్చక ఉద్యోగ జేఏసీ నీ అభినందించిన ముఖ్యమంత్రి.ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రదాన కార్యదర్శి ఆనంద్ శర్మ, అవసరాల ప్రసాద్ శర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

### రాంనగర్ లో పట్టపగలే దొంగతనం

### 7 తులాల బంగారం, రూ.35 వేల నగదు అపహరణ



భీమదేవరపల్లి, మార్చి 26(మేజర్ న్యూస్ సూర్య):పట్టపగలే ఓ గ్రామంలో ఏడు తులాల బంగారం, రూ.35 వేల నగదు దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వంగర ఎస్ఐ దివ్య వివరాల మేరకు.. రాంనగర్ గ్రామానికి చెందిన మండల కుమారస్వామి ఇంట్లో బుధవారం పట్టపగలు దొంగతనం చోటుచేసుకుంది. ఇంట్లో బీరువాలో ఉన్న ఏడు తులాల బంగారం, 20 తులాల వెండితో పాటు రూ.35 వేల నగదు అపహరణకు గురైంది. పట్టపగలే గ్రామంలో దొంగతనం జరగడంతో ప్రజలు హడలెత్తుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దివ్య తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ అందజేత



మహబూబాబాద్ క్రైమ్ , మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ రూరల్ గ్రామానికి చెందిన బాలాజీ గత సంవత్సరం నవంబర్ 5 తన సెల్‌ఫోన్ పోయిందని రూరల్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో సీఈఐఆర్ యాప్ ద్వారా ఉమెన్ పి సి ఉమా ట్రేస్ చేసి పోయిన ఫోన్‌ను గుర్తించి బాలాజీ అప్పగించినట్లు మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి. దీపిక రెడ్డి తెలిపారు.బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీకి సేవ చేసిన నేతల త్యాగాలు మరువలేనివి





### కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం

### పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### - పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. బుధవారం మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపల్లి సత్తయ్య కుటుంబాన్ని, సీనియర్ నాయకులు బోరెల్లి చిన్న ఉప్పలయ్య కుటుంబాన్ని, గనగాని సోమశేఖర్ గౌడ్ కుటుంబాన్ని, గూడ ఉప్పలయ్య కుటుంబాలను వేరువేరుగా సందర్శించి పరామర్శించి ఓదార్చి పార్టీ తరపున మద్దతు తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీకి వారు చేసిన సేవలు మరులేనివని వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు యువజన నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకలాపాలలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి ఉండాలి



### కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ అధ్యక్షురాల్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమైందని అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు కష్టపడి మన ఎమ్మెల్యేని గెలిపించుకున్నారని మహిళలు వెనుకబడి పోకుండా ముందుండాలని యాభై శాతం మహిళలకే రిజర్వేషన్లు ఇచ్చారని ఒక్కో మహిళా నాయకురాలు వందమందిని తయారు చేయాలని గడపగడపకు వెళ్ళి కాంగ్రెస్ పథకాలను ప్రతీ ఒక్కరికీ తెలియజేయాలని ప్రతీ మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు ప్రజల సమస్యలు అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళలూ నాయకత్వ పదవులు పొందాలని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని పార్టీ తరపున చేసే సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని అది ప్రజలతో సంబంధాలను బలోపేతం చేస్తుందని పార్టీ కార్యకలాపాల్లో తనకు వచ్చిన అనుభవాలను షేర్ చేస్తూ మహిళలు రాజకీయాల్లో ఎదుర్కొనే సవాళ్లు అవగాహనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశం చివర్లో అన్ని గ్రామాల మహిళా అధ్యక్షుల అభిప్రాయాలు విన్నారు. రాబోయే కార్యాచరణపై స్ఫూర్తినిచ్చే సూచనలు చేశారు. మహిళల నడుమ సంఘీభావం పెరిగేలా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మండల మహిళ అధ్యక్షురాలు బాగాల మాలతిరెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు అందే యాకయ్య బోనగిరి యాకస్వామి తోటకూరి పాండుకృష్ణ రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.